క్లుప్తంగా

సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి

ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టు



మచిలీపట్నంటౌన్: గత ఐదేళ్లుగా రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించి చైతన్యవంతులను చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) సూచించారు. నగరంలోని కొత్త హౌసింగ్‌బోర్డులో మంగళవారం రాత్రి రాష్ట్ర క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు (జానీ) నివాస గృహం వద్ద దళితుల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పేర్ని కిట్టు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీలకు తాను ఎప్పుడూ వెన్నంటి ఉంటానని చెప్పారు. పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని కృష్ణమూర్తితో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ గాడెల్లి డేవిడ్ శామ్యూల్, కార్పొరేటర్లు యంద్రపాటి నాగేశ్వరరావు, ఏకశిరి వెంకటేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, కేడీసీసీబీ డైరెక్టర్ గడిదేశి బాలజీసు, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎగ్గోని గాంధీ, క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా నాయకురాలు అనుపమ ముఖర్జీ, ఎల్ఐసీ ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు శోభన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బందెల థామస్‌నోబుల్, మద్దెల పాండురంగారావు, చాట్రగడ్డ ప్రసాద్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

ఆర్‌సీఎం ఫాదర్‌కు ఘన సత్కారం



బంటుమిల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరం ఆర్‌సీఎం చర్చిలో బుధవారం ఫాదర్ మండపాటి లూయిస్‌రాజుకు ఘన సత్కారం జరిగింది. గ్రామానికి చెందిన లూయిస్‌రాజు ఆర్‌సీఎం చర్చి ద్వారా రెవరెండ్ ఫాదర్‌గా బాధ్యతలు తీసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చర్చి సభ్యులు, సంఘస్తులు సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. బంటుమిల్లి ఆర్‌సీఎం రెవరెండ్ ఫాదర్ కామా అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ లూయిస్‌రాజు గ్రామంతో ఉన్న అనుబంధాన్ని, చిన్ననాటి జ్ఞాపకాలను, కుటుంబ విషయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఫాదర్లు జాన్, అనిల్‌కుమార్, సురేష్‌లను కూడా సంఘస్తులు, బంధువులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారిబాబు, పలువురు సిస్టర్లు, పలు గ్రామాల సంఘస్తులు, స్థానిక చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాల్లో అన్నదానం

చల్లపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్‌కే నగర్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రెండు వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేశారు. క్లబ్ జిల్లా నాయకులు నర్రా సాయిబాబు ఆర్థిక సహకారంతో స్థానిక నిమ్మలతోట, పార్వతమ్మ తోటల్లో ఉన్న రెండు వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మోపిదేవి వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్ జగన్

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- కోడూరులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

కోడూరు: పేదల సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి, వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కోరారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు, యువనేత సింహాద్రి వికాస్ కోడూరులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంతెన సెంటర్ దగ్గర నుంచి తూర్పు వైపు వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ప్రతి దుకాణదారుడి వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. స్థానిక ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార సభలో రమేష్‌బాబు ప్రసంగించారు. కోడూరు మండల



కోడూరులో ఓట్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు, యువనేత వికాస్

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తరువాతే ఓటు అడగటానికి వస్తానని గడప గడపకు మన



ఎమ్మెల్యే సింహాద్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేత లక్ష్మీనారాయణ

ప్రభుత్వ సమయంలో చెప్పానని, ఇప్పుడు హామీలను నెరవేర్చి ధైర్యంగా ఓటును అభ్యర్థిస్తున్నానని చెప్పారు. యువనేత వికాస్ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర సమయంలో కూడా రమేష్‌బాబు ప్రజల మధ్య ఉంటూ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు.

బాలశౌరి తీరుపై ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆగ్రహం

వైఎస్సార్‌సీపీ నుంచి జనసేనలో చేరిన వల్లభనేని బాలశౌరి తీరుపై రమేష్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం మెడికల్ కళాశాల, బందరు పోర్టు తన వల్లే వచ్చిందంటూ బాలశౌరి చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒకేసారి శంకుస్థాపన చేశారని, వాటిల్లో మచిలీపట్నం మెడికల్ కళాశాల కూడా ఉందని స్పష్టం చేశారు. బందరు పోర్టు, ఎదురుమొండి వారధి పనుల్లో జాప్యం జరగడానికి బాలశౌరే కారణమని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, సింహాద్రి చంద్రశేఖరరావును ఎంపీగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యన్నారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, ఎస్సీసెల్ నాయకులు నలకుర్తి రమేష్, గుర్రం బసవయ్య, వెన్నా ప్రసాద్, బీసీ సెల్ నాయకులు చిలకలపూడి ధర్మయ్య, లంకే రవి, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన యువత

తొలి ఓటు ఫ్యాన్ గుర్తుకే వేస్తామని ప్రకటన
కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు

కోడూరు: వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన నచ్చి యువత పెద్దఎత్తున పార్టీలో చేరారు. బుధవారం కోడూరు బీసీ, ఎస్సీ కాలనీలకు చెందిన యువకులను స్థానిక ప్రధాన సెంటర్‌లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువత కూడా జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులవ్వడం హర్షణీయమని అన్నారు. తమ తొలి ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తామని యువత స్పష్టం



యువతకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, యువనేత వికాస్

చేశారు. యువకులు కైలా శివశంకర వరప్రసాద్, చలపాటి బాలాజీ, పెద్ది సీతారాం, కాగిత మణికంఠ, గురుముచ్చు రాఘవేంద్రరావు, నవీన్, కంచర్ల చింటూ, మెరుగు మురళి, చాట్రగడ్డ బాలరవీంద్ర, బత్తు రాజేష్, గుర్రం నిఖిల్ పార్టీలో చేరినవారిలో ఉన్నారు. యువనేత సింహాద్రి వికాస్‌బాబు పార్టీలో చేరిన యువతను అభినందించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు లక్ష్మీనారాయణ

అవనిగడ్డ: నాగాయలంక మండలం ఏటిమొగకు చెందిన టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తిరుమలశెట్టి లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. లక్ష్మీనారాయణకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు తీరు, టీడీపీ విధానాలు నచ్చక పార్టీ మారినట్టు లక్ష్మీనారాయణ చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మద్ది చిన్నారి, విశ్వనాథపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు అంతా సిద్ధం

- ఆర్వో కార్యాలయం వద్ద బారికేడ్లు ఏర్పాటు
- పెడన ఈఆర్వో వెంకటరమణ

పెడన: ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం ఎన్నికల సంఘం నుంచి ప్రకటన రానున్నదని, గురువారం నుంచి ఈనెల 25వ తేదీ వరకు పెడన నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామని పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.వెంకటరమణ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఫారం–1 పబ్లిక్ నోటిఫికేషన్‌ను గురువారం ఉదయం 11 గంటల్లోపు జారీ చేస్తారన్నారు. పెడన తహసీల్దారు కార్యాలయంపైన ఏర్పాటు చేసిన ఆర్వో కార్యాలయంలో పెడన నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లను స్వీకరిస్తారని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్‌తో పాటు అఫిడవిట్‌ను సమగ్రంగా సమర్పించాలని సూచించారు. రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఒరిజినల్ ఫారం–బితో పాటు, ఫారం–ఎ కూడా సమర్పించాలన్నారు. జనరల్ అభ్యర్థులు నామినేషన్‌తో పాటు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలయితే 50 శాతం ఫీజు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, అయితే వారు తాజాగా తహసీల్దారు నుంచి క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకుని సమర్పించాలన్నారు. 21న ఆదివారం కావడంతో నామినేషన్లు స్వీకరించరని చెప్పారు. నామినేషన్ దాఖలు చేసే వ్యక్తితో పాటు మరో నలుగురిని మాత్రమే ఆర్వో కార్యాలయం లోపలకు అనుమతిస్తారని స్పష్టం చేశారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈనెల 26న నామినేషన్ల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఈ అభ్యంతరాలు కూడా పూర్తి



ఆర్వో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల హెల్ప్ డెస్క్

ఆధారాలతో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని, అదే రోజు సాయంత్రం బరిలో ఉండే అభ్యర్థులు, వారికి ఎన్నికల గుర్తుల కేటాయింపు, కేటగిరీల వారీగా విభజించి అభ్యర్థుల తుది జాబితా రూపొందిస్తామన్నారు. అభ్యర్థులు ఆర్వో కార్యాలయానికి వంద మీటర్ల దూరం నుంచి నడుచుకుంటూ రావాలన్నారు. నామినేషన్ పత్రాలను పరిశీలించిన పిమ్మట ఆర్వో చాంబరుకు వచ్చి నామినేషన్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

ఆర్వో వెంకటరమణ బుధవారం సాయంత్రం వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌లో భాగంగా కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీ గౌడపాలెం బీసీ కాలనీలోని ఎంపీపీ స్కూలులో పోలింగ్ స్టేషన్ దూరంగా ఉందని, దీనిని హరిజనవాడలోని కమ్యూనిటీ హాలులో ఏర్పాటుకు అనుమతుల కోసం నివేదిక పంపించారు. అయితే అందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతులు ఇవ్వలేదని, గతంలో ఉన్న బీసీ కాలనీలోని పాఠశాలలోనే కొనసాగించాలని పేర్కొంటూ ఆదేశాలు జారీ చేసినట్లు పార్టీ నాయకులకు ఆర్వో వివరించారు.

మంచి మనసున్న నేత జగన్

ఎమ్మెల్యే రమేష్ బాబు

చల్లపల్లి: పేదలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే మంచి మనసు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక చల్లపల్లి నారాయణరావు నగర్ ఎస్టీ కాలనీలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిరుపేద ఎస్టీలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేసిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు. యువనేత సింహాద్రి వికాస్ బాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబును, ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మానుపాటి నవీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభా ఉదయ్, జిల్లా అధ్యక్షుడు దేవరకొండ వసంత్, జిల్లా కార్యదర్శి కుంభా లక్ష్మయ్య, ఎరుకుల సేన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల పవన్, వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నలుకుర్తి రమేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శీరం వెంకట సత్యన్నారాయణ (నాని) పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేష్ కుమార్తెలు, అల్లుడు ప్రచారం

ఘంటసాల: ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమార్తెలు నిశ్చల, డాక్టర్ సహజ, అల్లుడు డాక్టర్ రంగనాథ్ బుధవారం ఘంటసాల ప్రధాన సెంటర్, సత్రవ సెంటర్, జగనన్న కాలనీ, అంబేడ్కర్ నగర్, మ్యూజియం రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాన సెంటర్లోని వర్తకులతో, ప్రజలతో మాట్లాడి వారి యోగక్షేమాలు ఆరా తీశారు. ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబును, ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులను గెలిపించాలని కోరారు.

లంకమ్మ అమ్మవారి గ్రామోత్సవం ప్రారంభం

- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు
- ఎమ్మెల్యే సింహాద్రి ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న ఎంపీ అభ్యర్థి తనయుడి నృత్యం



అమ్మవారిని ఆలయం నుంచి బయటకు తీసుకొస్తున్న పూజారులు

అవనిగడ్డ: దివిసీమ ఇలవేల్పుగా పూజలందుకుంటున్న లంకమ్మ అమ్మవారి గ్రామోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు అమ్మవారిని ఆలయం నుంచి బయటకు తీసుకొచ్చి ప్రత్యేక వాహనంలో ఉంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కొబ్బరికాయ కొట్టి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సింహాద్రితో పాటు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, యువనేత సింహాద్రి వికాస్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు తనయుడు సింహాద్రి రామ్‌చరణ్ ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని తాకేందుకు, మొక్కుకునేందుకు పోటీ పడ్డారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు తనయుడు సింహాద్రి రామ్‌చరణ్ అమ్మవారి కత్తులు చేతబట్టి చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు, చింతలపూడి బాలభాస్కరరావు(బాలు)తో పాటు పలువురు



గ్రామోత్సవం సందర్భంగా అమ్మవారి కత్తులతో నృత్యం చేస్తున్న సింహాద్రి రామ్‌చరణ్

ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. బుధవారం నుంచి ఈనెల 23 వరకూ అమ్మవారు అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఊరేగుతారు. 23న ఆలయ ప్రవేశంతో అమ్మవారి జాతర జరుగుతుంది.

అమ్మవారి భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

అవనిగడ్డ: అవనిగడ్డ గ్రామదేవత లంకమ్మ అమ్మవారిపై రాసిన భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక పూజల అనంతరం ఆ ఆడియో గీతాలను ఆవిష్కరించారు. ఈ ఆడియో గీతాలకు సూరగం రామకృష్ణ ప్రసాద్, నరహరిశెట్టి జ్యోతి, ఎస్.స్వర్ణలత, ఎన్‌బీ కామేశ్వరి స్వరరచన చేయగా, గుడివాక విష్ణుప్రసాద్ రచన, సతీష్‌కుమార్ కోరస్ అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు, చింతలపూడి బాలుతో పాటు పలువురు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిపూర్వకంగా శ్రీరామ శోభాయాత్ర



పేర్ని కిట్టుకు శీతల పానీయాలు అందజేస్తున్న ముస్లింలు

మచిలీపట్నంటౌన్: శ్రీరామనవమి సందర్భంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నగరంలో శ్రీరామ శోభాయాత్రలో భక్తులు భారీగా పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం హిందూ కళాశాల వద్ద నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో వందలాది మంది భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని జై శ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. నగరంలోని ప్రధాన రోడ్ల వెంట ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ వెంట, ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ ర్యాలీలో వైఎస్సార్ సీపీ మచిలీపట్నం నియోజకవర్గ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. మైనార్టీ వర్గానికి చెందిన మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా శోభాయాత్రలో పాల్గొన్నారు. పలువురు ముస్లింలు యాత్రలో పాల్గొన్న వారికి శీతల పానీయాలను అందజేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు.

నేటి నుంచి వెంకన్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు

మచిలీపట్నంటౌన్: నగరంలోని బచ్చుపేటలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 18 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి వ్యవస్థాపక చైర్మన్ ముత్తేవి రవికాంత్, ఈఓ ఎస్ఎస్ చక్రధరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కమనీయం..సీతారాముల కల్యాణం

మచిలీపట్నంటౌన్: శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా నగరంలో బుధవారం సీతారాముల కల్యాణ ఘట్టం వైభవంగా జరిగింది. నగరంలోని పలు రామాలయాలతో పాటు ఇతర దేవాలయాలు, పందిళ్ల వద్ద సీతారాముల కల్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. భక్తులకు పానకం, చలిమిడి, వడపప్పు ప్రసాదాన్ని అందజేశారు. నగరంలోని శ్రీ భద్రాద్రి శ్రీరాముల వారి దేవాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కూనపరెడ్డి శ్రీకృష్ణారావు దంపతులు కళ్యాణంలో పీటలపై కూర్చున్నారు. స్వామివారిని మచిలీపట్నం వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ఇతర ప్రముఖులు, భక్తులు దర్శించుకున్నారు. లక్ష్మీటాకీసు సెంటరులోని శ్రీ వైకుంఠ రామ మందిరంలో సీతారామ స్వామిని ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), జయసుధ దంపతులు దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రతినిధి, రెండో డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ చంద్రకుమార్ పర్యవేక్షించారు. ఇనుగుదురుపేటలోని రామమందిరంలో జరిగిన శ్రీరామనవమి కళ్యాణంలో 22 జంటలు పీటలపై కూర్చున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, 28వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ మొహమ్మద్ సాహెబ్ పాల్గొన్నారు. రాజుపేటలోని మర్రి చెట్టు రామాలయం, రంగా బొమ్మ సెంటర్‌లోని రామాలయంలో కల్యాణం నిర్వహించారు. కోనేరుసెంటర్‌లో పండ్ల వర్తక సంఘం, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్, నార, ఇనుప కొట్ల సందులో రామాలయం, రంగనాయక స్వామి దేవస్థాన వాణిజ్య దుకాణాల నిర్వాహకుల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న రామాలయాల్లో, ఇతర దేవాలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు నిర్వహించి అన్నసమారాధన నిర్వహించారు.

కోడూరు: శ్రీరామనవమి పర్వదిన వేడుకలు కోడూరు, చుట్టు పక్కల గ్రామాల్లో బుధవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని కనులపండువగా జరిపారు. కోడూరు యర్రారెడ్డివారిపాలెం రామాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోని రామాలయం వద్ద స్వామివార్ల విగ్రహాలను ఊరేగించి, కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. షిర్డిసాయి దివ్యజ్ఞాన ధ్యాన మందిరం, అయ్యప్పస్వామివారి ఆలయాల్లో కూడా నవమి వేడుకలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. లింగారెడ్డిపాలెం, జరుగువానిపాలెం, పోటుమీద, ఉల్లిపాలెం, నరసింహపురం, స్వతంత్రపురం గ్రామాల్లోని రామమందిరాల కమిటీల సభ్యులు డప్పువాయిద్యాలు, మేళతాళాల నడుమ స్వామివారి చిత్రపటాలను ప్రత్యేక వాహనాల్లో ఊరేగిస్తూ ఉల్లిపాలెంలోని కృష్ణానది వద్దకు తీసుకువెళ్లి పుణ్యస్నానాలు చేయించారు. పిట్టల్లంక, యర్రారెడ్డివారిపాలెం రామాలయంలో స్వామివార్ల కల్యాణం జరిపి, అన్నసమారాధన నిర్వహించారు. భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదం పంపిణీ చేశారు. నక్కవానిదారి గ్రామ భక్తులు స్వామివార్ల చిత్రపటాలను కోడూరు పురవీధుల వెంట ఊరేగించారు.ముందు భాగంలో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా గుర్రం నృత్యం ఆకట్టుకుంది.

గూడూరులో...

గూడూరు: శ్రీరామ నవమి పర్వదినాన్ని మండలంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. గూడూరు మారుతీ నగర్‌లోని రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు కనుల పండువగా సాగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. మండలంలోని ఆకులమన్నాడు శివారు చిన్న ఆకులమన్నాడులోని రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు పట్టువస్త్రాలు, పండ్లు సమర్పించారు. వివిధ గ్రామాల్లోని రామాలయాల్లో



శ్రీ కోదండరామ మందిరంలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పేర్ని నాని, జయసుధ దంపతులు

ఘనంగా నవమి వేడుకలు జరిగాయి. సామూహిక అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

పెడనలో భక్తి శ్రద్ధలతో రాములోరి కల్యాణం

పెడన: పట్టణంతో పాటు మండలంలోని వివిధ కోదండ రామాలయాల్లోను, అభయాంజనేయ స్వామి ఆలయాల్లోను శ్రీరామనవమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థానం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో పరసా లక్ష్మీనారాయణ, నాగేంద్రమ్మ దంపతులతో పండితులు భవానీశంకర్ రాములోరి కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. గౌడ సంఘం అధ్యక్షుడు పటమట బలరాం, కార్యదర్శి చిల్లిముంత చిరంజీవులుతో పాటు సంఘ సభ్యులు, ప్రతినిధులు, సంఘ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. పట్టణంలోని ఆరో వార్డులో కోదండ రామాలయంలోని స్వామివారిని మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు కటకం నాగకుమారి, ప్రసాద్‌లతో పాటు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బండారు మల్లి, ఉపాధ్యక్షుడు కోడూరు శ్రీను తదితరులు దర్శించుకున్నారు. కాపులవీధిలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించారు.

నాగాయలంకలో...

నాగాయలంక: శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో రామాలయాల్లో బుధవారం శ్రీసీతారామ కల్యాణ వేడుకలు కమనీయంగా జరిగాయి. మండలంలోని భావదేవరపల్లి ఆలయంలో పీటలపై గ్రామ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, స్వర్ణ దంపతులు కూర్చున్నారు. నాగాయలంక కృష్ణానదితీరం లోని శ్రీరామ పాద క్షేత్రంలో సాయి మెస్ అధినేత చుండూరు రుషికుమార్, శోభాదేవి దంపతులు కల్యాణం జరిపారు. చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, ఉప్పల లీలాకృష్ణప్రసాద్ పర్యవేక్షించారు. నాగాయలంకలోని తిప్పాలెం, సబ్బనేనిబజారు, తూర్పుబజారు, పల్లెపాలెం రామాలయాలలో సీతారాముల కల్యాణ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల నుంచి సీతారాముల చిత్ర పటాలతో పుణ్యస్నానాలకు కృష్ణానదికి ఊరేగింపుగా తరలివెళ్లారు. మండలంలోని రేమాలవారిపాలెం శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయం, వక్కపట్లవారిపాలెం, మర్రిపాలెం, నంగేగడ్డ గ్రామాలలోని రామాలయాలు, తీరప్రాంత మత్స్యకార గ్రామాలలో, ఎస్సీ, ఎస్టీ వాడల్లో శ్రీరామనవమి సందర్భంగా, సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు.



మల్లేశ్వరం కోదండరామాలయంలో జరిగిన రాములవారి కల్యాణం

అవనిగడ్డలో...

అవనిగడ్డ: మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల రామాలయాల్లో శ్రీరాముల వారికి కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా భక్తులకు పానకం, ఫలహారం అందజేశారు. కొన్నిచోట్ల అన్న సమారాధన నిర్వహించారు. తొమ్మిదో వార్డు రామాలయంలో కొల్లి పిచ్చేశ్వరరావు దంపతులు, మూడవ వార్డులో న్యాయవాది వడ్డి రవీంద్ర దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. మోదుమూడి, అశ్వారావుపాలెం, వేకనూరు, గుడివాకవారిపాలెం, బందలాయిచెరువు, తుంగలవారిపాలెం, పులిగడ్డ, దక్షిణచిరువోలులంక, రామచంద్రపురం, రామకోటిపురం, కొత్తపేట, ఎడ్లంకలోని రామాలయాల్లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు.



పెడన బస్టాండు వద్ద అభయాంజనేయస్వామి దేవస్థానం వద్ద రాములోరి కల్యాణంలో భక్తులు

చల్లపల్లిలో...

చల్లపల్లి: శ్రీరామ నవమి వేడుకలు బుధవారం స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. కొల్లిపర నాగేశ్వరరావు – నళిని దంపతులతో వేద పండితులు లంక ప్రసాద్ కల్యాణ మహోత్సవం జరిపించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు అన్నవరపు పాండురంగారావు, కార్యదర్శి వరదా హరిగోపాల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. మండలంలోని రామాలయాల్లో రాములవారి కళ్యాణం వైభవంగా జరిగింది.

బంటుమిల్లిలో...

బంటుమిల్లి: మండలంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వార్షిక కల్యాణోత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. లక్ష్మీనారాయణపురం, జానకీరామపురం, నాగేశ్వరరావుపేట గ్రామాల్లో రామాలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెంలో శ్రీసీతారాములకళ్యాణంలో భక్తులు

మోపిదేవిలో...

మోపిదేవి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. రావివారిపాలెం కోదండ రామాలయం వద్ద సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. గ్రామస్తులు పర్చూరి శ్రీనివాసరావు దంపతులు, కావూరి మురళి దంపతులు పీటలపై కూర్చుని కల్యాణం నిర్వహించారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పర్చూరి అంజయ్య, గద్దె బాబూరావు, గద్దె శ్రీహరి, రావి సురేష్, బాబి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

కృత్తివెన్నులో...

కృత్తివెన్ను: శ్రీరామనవమి వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. యండపల్లి, అడ్డపర్ర గ్రామాలలో అన్నసమారాధనలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు పానకం, ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఘంటసాలలో...

ఘంటసాల: మండలంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఘంటసాల తూర్పు, పడమట రామాలయాలు, పెద్దగూడెం, దేవరకోట, శ్రీకాకుళం, కొడాలి తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం, గ్రామోత్సవాలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ చేశారు.